**1983 ఉగాది కథానికల పోటీలో రు. 116/-లు కన్సొలేషన్ బహుమతి పొందిన కథ**

**మనిషయిన ప్రతి వాడికీ ఒక గుండె ఉంటుంది. అలాగే ఒక మన సనేదీ ఉంటుంది. మనసున్న చోట స్పందన, అనుభూతి స్థావరం ఏర్పరచుకోవటం సహజం.**

**దగా పడ్డ ప్రతివాడూ ప్రతీకారం తీర్చుకోవటానికే ప్రయత్నిస్తాడు. అలా తీర్చుకోలేనంత మాత్రాన అతనికి కసి, ఆ కేశం లాంటివి లేవని కానీ, ఒక వేళ ఉన్నప్పటికీ వాటిని అతని అసమర్థత నిర్వీర్యం చేస్తుందని కానీ అనుకోవాల్సిన పనిలేదు.**

# ధృష్టద్యుమ్నుడు



## కవితాప్రసాద్

నిజం చెప్పాలంటే ఏవో యాదృచ్ఛిక సంఘటనల ద్వారానే జీవితంలోని కొన్ని అదృశ్య కోణాలు మనకు అవగాహన కొస్తాయి. నా కుద్యోగం రావటం గనక జరక్కపోతే హైద్రాబాద్ వచ్చి ఉండేవాణ్ణే కాదు. హైద్రాబాద్ రావటం జరక్కపోతే అరుణాచలం లాంటి వ్యక్తి తటస్థపడటం జరిగివుండేదీ కాదు. వైజాగ్‌లో నాలుగేళ్లు కెమిస్ట్రీలో రీసర్చి చేసి, ఆ వాతావరణంలో యింక కొత్తదనం అనుభవించాల్సినదేదీ లేదనే నిర్ధారణ కొచ్చిన రోజుల్లో, ఎప్పుడో సరదాగా అప్లై చేసిన దానికి ఉద్యోగం రావటం, దానికి హైద్రాబాద్‌లో పోస్టింగవటం జరిగిపోయాయి. "డాక్టరేట్ సంగతి గైదెరుగు, గవర్నమెంటుద్యోగం! గెజిటెడ్ పోస్టు! మూడింక్రిమెంట్లు అరు డి. ఏ. ల్లా హాయిగా ఉద్యోగం చేసుకో!" అన్న ఫ్రెండ్స్ (మ)హితోక్తులను పాటించి భాగ్యనగరం చలో అన్నాను. ట్రైనెక్కేదాకా నాకు హైద్రాబాద్ కానీ, అక్కడ అరుణాచలంలాంటి ఒక వ్యక్తి వుంటాడని, నా అనుభవాల్లో ప్రముఖస్థానం వహించబోతాడని కానీ నాకు తెలీనే తెలీదు. మన కళ్ళఎదుట నిత్యం తారసిల్లే సర్వసాధారణ జీవితాల్లోనే మనం అనుకోని వ్యక్తిత్వాలుంటా యనటానికి అరుణాచలం ఒక చక్కని ఎగ్జాంపుల్.

అరుణాచలం పూర్తి పేరు అరుణాచల రమణ. కొన్ని పేర్లు మనకు చాల అరుదుగా కన్పిస్తుంటాయి. కాని బహు ఆకర్షణీయంగా వుంటాయి. అందుకే మా డైరెక్టర్ 'ఇంటర్‌కం'లో పిలవటానికీ, అతను రావటానికీ మధ్య నా ఆలోచనలు నాకు తెలీకుండానే ఆ పేరుకు ఒక ఆకృతిని కల్గించటానికి ప్రయత్నించాయి. నా చిన్నప్పుడు, అంటే యింకా చదవటం, రాయడం రానప్పుడు. కేవలం బొమ్మల పుస్తకాలే కళ్ళతో చదువుకుంటున్న రోజుల్లో, యుద్ధం చేస్తున్న రావణాసురుడి బొమ్మను చూసి రాముడంటే అతనే అనుకునేవాణ్ణి కొంత కాలం! అందుకు కేవలం ఆ వయస్సప్పుడే నాలో పొటమరించిన హేతువాద లక్షణాలు కారణమని నేను యిప్పటికీ అనుకుంటూ వుంటాను. ఆరు తలలున్న కుమారస్వామి, నాలుగు తలలున్న బ్రహ్మలలాగానే పది తలలున్న వాడే దేవుడని, దేవుడైన రాముడని, నేను ఊహించబోవడమే అందుకు కారణం! ఆ వయసులో అలా ఊహించటంలో తప్పులేదేమో కాని అరుణాచలం గురించి మళ్ళా అలాంటి ఊహలే చేసి ఆ తర్వాత సిగ్గుపడాల్సి రావటం యిప్పుడు నా విషయంలో నాకే చిన్నతనం అనిపించింది.

స్వింగ్ డోర్‌ను తోసుకుని లోపలికి వచ్చిన అరుణాచల రమణ నావంక చూడకుండానే సూటిగా డైరెక్టర్‌కు విష్‌చేసి నిలబడ్డాడు. సన్నగా, బక్క పల్చగా, పొడుగ్గా, నల్లగా, వేళ్ళాడిపోతున్న చొక్కా, ఫోల్డింగ్ వుందో లేదో తెలీని పాంట్, పొడుగు ముక్కు, వెడల్పాంటి చెక్కిళ్ళు ముందుకు పొడుచుకు వచ్చినట్లుండే గడ్డం, ఇదీ సంక్షిప్తంగా అరుణాచలం! ఇంకా అతన్ని పరిశీలిస్తూండగానే—

"ఇతను అరుణాచల రమణ. ఇక్కడ కెమిస్టు మీలాగానే. మీ యూనిట్ ఇన్‌ఛార్జి మూర్తిగారు ప్రస్తుతం లీవులో వున్నారు. మీరు లాట్‌లో అలవాటుపడేవరకు, అరుణాచలం విల్ అసిస్ట్ యూ! హి యీజ్ సింప్లీ

యాస్ ఎక్స్‌పర్ట్ ఇనెవ్విరిథింగ్" అని అతన్ని పరిచయం చేయడం అయిపోయాక "మీట్ మిస్టర్ రావ్" అని నన్ను కూడా పరిచయం చేసి చేతులు దులుపుకుని "ఓ.కే. కారీ ఆన్" అనేశాడు మా డైరెక్టర్. నేను లేచి నిలబడ్డాను షేక్‌హాండిద్దామని. కాని అప్పటికే అరుణాచలం బయటకు వెళ్ళిపోవటం జరిగిపోయి నిర్ఘాంతపోయాను నేను. నాకెందుకో కొంచెం చిరాగ్గా అన్పించింది. ఉద్యోగంలో చేరుతూనే యిలాంటి అనుభవాన్నెదుర్కొన్నందుకు. ఏమిటీ వ్యక్తి? అనిపించింది. అతని స్వభావమా? .... నిర్లక్ష్యమా? ఇలాంటి వ్యక్తితో వ్యవహరించటం నాకింతకుముందెన్నడూ అనుభవంలో లేని విషయం! అయితే నా ప్రవృత్తిరీత్యా నాకీ విషయం కొంత ఆసక్తిగా కూడా అన్పించింది. నాకు సైకలాజికల్ స్టడీ ఒక హాబీ! నిజానికది రచనల విషయంలోనే కాక- జీవితంలోనూ ఎంతో కొంత నాకు ఉపయోగపడుతూ వచ్చింది. లేకపోతే యూనివర్శిటీలో చదువు. రీసర్చిలాంటి వాటికి ఎప్పుడో తిలోదకాలివ్వవలసి వచ్చేది! అంతేకాక నేను బాగా మాట్లాడగలనని. యితరులను ఆకట్టుకోగలనని నా మీద నాకు గుడ్డిదో. మెల్లదో. ఒక నమ్మకం! ఎలాంటి తరహా మనిషితోనైనా సాన్నిహిత్యం ఏర్పరచుకోగలననే విశ్వాసం నాకుంది. ఇన్ని కారణాలవలన ఈ అరుణాచలం విషయం ఏమిటో ఆసాంతం పరిశీలిద్దామన్న వుబలాటం కలిగింది నాకు.



అయితే నా ఉత్సాహం నీరుకారిపోవటానికి ఎంతో కాలం పట్టలేదు. అతను నా విషయంలో బొత్తిగా ఆసక్తి చూపలేదు సరికదా! తన విషయంలో నాకూ ఏ మాత్రం అవకాశం యివ్వలేదు. ఉద్యోగంలో జాయినయి ఒక సంవత్సరం అయినా గొంగళి వేసిన చోటే వుంది.

అరుణాచలం మితభాషి. ఎప్పుడూ ఏదో పోగొట్టుకున్న వాడిలా దైన్యం మూర్తీభవించిన ముఖంతో వుండేవాడు. అవసరం అయినంత మేరకు ముక్తసరిగా మాట్లాడతాడు. అది కూడా లాబ్‌లో పని. ఆఫీసు విషయాలకు సంబంధించినంత మేరకే! ఏ ఫంక్షన్లకీ అతను వచ్చేవాడు కాదు. అంతేకాక నాకు వింతగా అన్పించింది. అతని రాకపోకలను గురించి ఎవ్వరూ పట్టించుకోకపోవటం! బార్లూ. హోటళ్లూ. సినిమాలూ. క్రికెట్టూ. వీటి గురించి అతనికి తెలుసో. లేదో నాకు తెలియదు. అసలు యీ లౌకిక ప్రపంచంతో సంబంధం ఉన్నట్లే ప్రవర్తించేవాడు కాదు. ఒకళ్ళిద్దరు అతనంటే వేళాకోళంగా మాట్లాడం నేను గమనించినా. మొత్తంమీద మా లాబ్‌లో అందరికీ అతనంటే గౌరవం కొంతైనా ఉండడం మాత్రం నేను తెలిసికొన్న నిజం. దానికి కారణం అతను వర్కు విషయంలో మంచి ఎక్స్‌పర్ట్ కావటమే అని నాకు తెలుసు.

ఇద్దరి వ్యక్తుల నడుమ స్నేహం ఏర్పడాలన్నా. అది వృద్ధి పొందాలన్నా కొన్ని అభిరుచులు కామన్‌గా వుండాలి!. కొన్ని అభిప్రాయాలు ఏకీభవించాలి. జరిగిన సంవత్సరం కాలంలో అలాంటివి ఒక్కటైనా నేను కనుక్కోలేకపోయి చేతులెత్తేసిన తరుణంలో ఒక చిన్న సంఘటన జరగడం. అది క్రమంగా మా యిద్దరి నడుమ అనుకోని విధంగా సాన్నిహిత్యం ఏర్పడడానికి దోహదపడం జరిగింది. ఆ సంఘటన. ఓ పత్రిక నిర్వహించిన పోటీలో నా కథకు తృతీయ బహుమతి వచ్చి. నా పరిచయం ఫొటోతోసహా ప్రచురింపబడటం! అయితే ఆ విషయం మా ఆఫీసులో మిగతా వారెవరూ గమనించకపోయినా అరుణాచలం మాత్రం తనంతట తాను నా వద్దకువచ్చి అభినందించటం నాకు ఆనందంతోపాటు విస్మయాన్ని కూడా కల్గించింది. అరుణాచలం లాటి వ్యక్తికి యిలాంటి యింట్రెస్టు వుంటుందని నేను కలలో కూడా వూహించ

లేకపోవడమే అందుకు కారణం.

ఎదురుచూస్తున్న తీగ కాలికి తగిలినట్లయింది. ఈ అవకాశాన్ని జారవిడుచుకో లేదు నేను. ఫలితంగా మా యిద్దరిమధ్య కొద్దికాలంలోనే స్నేహం పెరిగింది. కాని అయిదేళ్ళయినా అది ఒక పరిధి దాటక పోవడం నేను గమనించాల్సివచ్చింది. మా మాటలూ, చేతలూ, చర్చలూ అన్నీ ఆఫీసు వరకే పరిమితం అయిపోయాయి. అతనెప్పుడూ నన్ను తన యింటికి ఆహ్వానించలేదు. లేదా తను మా యింటికి రాలేదు. తన వ్యక్తిగత జీవితం చీకటిలోనే ఉండిపోయింది. అతను యిలా ఎందుకు అందరినించీ దూరంగా ఉంటున్నాడో నాకు అంతుపట్టలేదు. కాని ఉన్నంతలో నాఒక్కడితోనే దగ్గరగా మసలుతున్నాడని నాకేగాక మా ఆఫీసులో మిగతా వాళ్ళకూ తెలుసు. అందుకే, ఆ రహస్యాన్ని ఛేదించాలని నేనెప్పుడప్పుడూ అనుకున్నప్పటికీ ఆ కారణంగా మా మధ్య ఏర్పడిన యీ కాస్త సాన్నిహిత్యాన్నీ చెడగొట్టుకోవటం నా కిష్టం లేకపోయింది. అందుకే అవకాశం కోసం ఎదురు చూడడం మినహా మరేమీ చేయలేక మిన్నకుండిపోయాను.

ఇంతలో నాకు మద్రాస్‌కు ట్రాన్స్‌ఫర్ అవటం జరిగింది. వీడ్కోలు పార్టీ అయిపోయిన తర్వాత అరుణాచలం అన్నాడు—

"మాస్టారూ! మీకు నేను మరో ప్రత్యేక పార్టీ యివ్వదలుచుకున్నాను. సాయంత్రం రెడీగా ఉండండి," అని. అరుణాచలం పార్టీ యిస్తాననటం ఒక ఆశ్చర్యం అయితే, అది మందుపార్టీ కావటం మరో వింత! అప్పుడు తెరిచాడు అరుణాచలం తన బతుకుపుస్తకం. "మాస్టారూ! మీ మనసులో చాల కాలంగా ఉన్న కోరిక నాకు తెలుసు. నా కథ తెలుసుకోవాలని." అంటూ చెప్పిన అతని కథంతా విన్నాక నా కన్పించింది- అరుణాచలానికీ, నాకూ మధ్యఏర్పడ్డ స్నేహం నేననుకొన్న దానికన్నా ఎన్నోరెట్లు అధికంగా. ప్రాణప్రదంగా భావిస్తున్నాడని. అతని సాంసారిక రహస్యాన్ని నాతో చెప్పడమే అందుకు తిరుగులేని నిదర్శనం!

అరుణాచలం అందగాడు కాదు. ఆస్తిపాస్తులున్నవాడు అసలే కాదు. కాని తల్లిదండ్రులు కట్నం యివ్వలేని కారణంగా అరుణాచలానికి అందమైన జీవిత భాగస్వామిని అమరింది. అరుణాచలం అందగాడు కాకపోవచ్చును కాని అతని హృదయంలో ఎంతో భావుకత వున్నవాడు. అమృతాన్ని తన హృదయంలో నింపి తన భార్యకు అందించాడు. ఆమెను సుఖపెట్టాలని తపించాడు. ఆమెను తన పూర్వజన్మలోని అదృష్టంగా తలపోశాడు. కాని భౌతిక సుఖవాంఛల్నే ఉత్కృష్టంగా భావించే ఆమె అతని స్వప్నాల్ని నేలరాచింది. అతని అభిమానాన్ని, ఆదరణనూ తృణీకరించింది. సంసారంలో సుఖం అనేది లేకుండా చేసింది. అంతలో తారసపడ్డాడామెకు తన కాలేజీ రోజుల్లోని మాజీ ప్రియుడు. అతన్నూ ఆమె వాళ్ళ సంబంధం అరుణాచలం కళ్ళముందే నిరాఘాటంగా విచ్చలవిడిగా సాగిపోతోంది! అరుణాచలం అతన్ని ఏమీ చేయలేకపోయాడు. అతని ఆస్తి, ఐశ్వర్యం, రూపం, రౌడీయిజం అరుణాచలాన్ని అసమర్థుణ్ణి చేశాయి.

ఇదీ అరుణాచలం భగ్న జీవితం! కానీ యింత జరిగినప్పటికీ అతను ఆమెను యింకా ప్రేమిస్తూనే వున్నాడు! ఎప్పటికైనా ఆమె తనను అర్థం చేసికొంటుందనే అతని ఆశ. ఏవో స్వాంతన వచనాలు పలకటం తప్ప నేను అరుణాచలానికి ఏమి చేయగలను?

కాలగర్భంలో మరో పదేళ్ళు గడిచాయి. మళ్ళీ నాకు హైదరాబాద్‌కు ట్రాన్స్‌ఫరయింది. ఈ మధ్యకాలంలో నేనెప్పుడూ అరుణాచలాన్ని చూడడం తటస్థించలేదు. అతను హైదరాబాద్‌లోనే స్థిరంగా వుండిపోయాడు. రెండేళ్ళ క్రితం అరుణాచలం భార్య లుకేమియాతో అరుణాచలాన్ని భౌతికంగా కూడా ఒంటరివాణ్ణి చేసి వెళ్ళిపోయిందని అరుణాచలం వ్రాసిన ఒక ఉత్తరం ద్వారా తెలిసింది. అంతే! యింతకాలానికి మళ్ళీ యిదే అరుణాచలాన్ని చూడడం. తను స్టేషన్‌కు వచ్చి నన్ను వాళ్ళ యింటికి తీసుకుపోయాడు బలవంతంగా. "మాస్టారూ! మీరు యివాళ్ళా రెస్టు తీసుకోండి. రేపు డ్యూటీలో జాయినవవచ్చు. సాయంత్రం మిమ్మల్నొక చోటుకు తీసుకెళ్ళాలి!" అని నన్ను సస్పెన్సులో వుంచి తను ఆఫీసుకు వెళ్ళిపోయాడు.

ఆ సాయంత్రం వెళ్ళాం మేమిద్దరం! ఎవరిదగ్గరకో కాదు! అరుణాచలం జీవితం ఛిన్నాభిన్నం కావడానికి కారణమయిన వ్యక్తి. అరుణాచలం భార్య మాజీప్రియుడు. అతనిప్పుడు మంచంలో వున్నాడు. చిక్కి శల్యమై దయనీయమైన స్థితిలో ఒంటరిగా. ఆలనాపాలనా చూసే దిక్కు లేకుండా. నిస్సహాయ స్థితిలో వున్నాడు. అప్పటికే రెండుసార్లు "హార్ట్ అటాక్" వచ్చిందట. మరోసారివస్తే అదే ఆఖరిసారని డాక్టర్లు హెచ్చరించారట! అరుణాచలం అతని దగ్గర కూర్చుని ఆత్మీయంగా, ఆర్ద్రంగా పరామర్శిస్తుంటే నాకు విస్మయం అనిపించింది! అతని మీద నాకున్న అభిమానం మరింత పెరిగింది. ఆ వాతావరణంలో ఉండలేక గదిగుమ్మం బయటకు వచ్చి సిగరెట్ వెలిగించాను. అతనేదో ఆయాసపడుతూ అంటున్నాడు. చెవులు రిక్కించి వినసాగాను.

"అరుణాచలం! నీకు ఘోరమయిన అన్యాయం చేశాను. అతి హేయంగా ప్రవర్తించాను. అయినా ఈనాడు నువ్వు నన్నిలా పరామర్శించడానికి వచ్చావంటే నమ్మలేకుండా ఉన్నాను! నామీద నీకు నిజంగా కోపం లేదా!"

బదులుగా అరుణాచల చిన్నగా నవ్వి అన్నాడు.

"నిజమే! కొంత కాలం కోపంగా వుండేది. కాని, తర్వాత లేదు."

"ఏం?"

"నువ్వెప్పుడన్నా మీ రెండో కుర్రాణ్ణి జాగ్రత్తగా గమనించావా?"

"అంతగా లేదు అరుణాచలం! వాడు పసివాడుగా వుండగానే ఆమె పిల్లల్తో సహా పుట్టింటికి వెళ్ళిపోయింది! చివరకు నే నిలా వున్నా ఆమె రాలేదంటే నేనంటే ఎంత అసహ్యమో!" అని, కాసేపాగి "అయితే?"

## జంధ్యాలతో ముఖాముఖి



దర్శక- రచయిత శ్రీ జంధ్యాల 'ఆంధ్రజ్యోతి' సచిత్ర వారపత్రిక పాఠకుల ప్రశ్నలకు జవాబులు యిస్తారని తెలియజేయడానికి సంతోషిస్తున్నాము. మా అభిమాన పాఠక లోకం తమ ప్రశ్నలను- జంధ్యాలతో ముఖాముఖి, ఆంధ్రజ్యోతి సచిత్ర వారపత్రిక, పోస్ట్ బాక్స్ నెం. 712, విజయవాడ-520 010' చిరునామాకు 15-5-1983 లోగా చేరునట్లు పంపాలి.

ఉత్తమ ప్రశ్నలు మూడింటికి వరుసగా- రు. 25/- రు. 15/- రు. 10/- బహుమతులు వారం వారం వుంటాయి.

—ఎడిటర్

## స్వయం ప్రేమచే పురుషత్వమును కోల్పోయిన వారు ఏల అర్థమనిషిగా జీవించవలె

నా ప్రియమైన యౌవన యువకులారా

ఇప్పుడు మీ దేహంనిండా చిక్కినాది నరములు సడలిపోయి కుటుంబ జీవితములో శక్తిపోగొట్టుకొని ముసలివారివలె కనబడుచున్నారా ?

దీనికి కారణమేమి ?

మీరు యౌవనములో తెలియక చేసిన తప్పుల వలన ఇప్పుడు మీ దేహ ఆరోగ్యము తగ్గి ముఖతేజస్సున్ను, యౌవన శక్తియు తగ్గి కండ్లు గుంటలు పడి, చంపలు అంటుకొని పోయి దేహ ఉష్ణం అధికమై కండ్లు మంట, చూపు తక్కువ చేతులు కాళ్ళు అవసరమైన అంగములు సడలిపోవుట, మలం సాపీగా పోకుండుట నడుము, వీపు, వెన్నెముకలలో నొప్పి, కీళ్ళు నొప్పులు, భయం, సిగ్గు ఏర్పడి ఈ విషయం పరుల వద్దనో తలిదండ్రుల వద్దనో చెప్ప సిగ్గుపడి దాంపత్య జీవితమునకు ముందు కష్టపడుచున్నారు. మరికొందరు వివాహమైన తరువాత దాంపత్య జీవితంలో సుఖమొందక కష్టపడుచున్నారు. ఇంకా కొందరు యీ విధమైన పురుషత్వమును కోల్పోయిన వ్యాధిగల వారలకు మేముచికిత్స చేయుదుము. మీరు కావలసిన చికిత్స పొందవచ్చును. ఒక నెల చికిత్సకు స్పెషల్ సెట్టు ఒకటికి ధర రూ. 50—00 లు. సూపరు సెట్టు ఒకటికి ధర రూ. 75—00 వి. పి. పి. కలదు. కావలసిన వ్రాయండి. తపాలా ఖర్చు ఉచితం.

వివరములకు :

**DR G. MAKESWARAN.. (WAJ) Post Box No. 109.**
**453. MAIN ROAD Salem—636001.**



## సంపాదించండి !

**కేవలం రు. 15/-లు మాత్రం ఖర్చుతో రు. 26. 496/లు తేలికగా సంపాదించండి !**

మీ ఖాళీ సమయంలో అదనపు సొమ్ము సంపాదించండి. తాకట్టులు, హామీలు, గ్యారంటీలు, ఆస్తులు యిలాంటివి ఏమీ లేకుండానే పొందవచ్చును.

**SAKTHI ENTERPRISES, (Regd No.1429/84)**
**No. 5, Sampengi Reddy Street. West Mamoalam.**
**MADRAS—600 033.**



సమగ్రమైన వార్తలకు, సముచితమైన వ్యాఖ్యలకు, సువిశితమైనసంపాదకీయాలకు, సుందరమైన వ్యాసాలకు

**ఆంధ్రజ్యోతి**

దినపత్రిక చదవండి !


అన్నాడతను.

"ఏమీ లేదు !" నిటారుగా కూర్చుని అన్నాడు అరుణాచలం నింపాదిగా—"జాగ్రత్తగా పరికిస్తే వాటిలో నా పోలికలు తేలిగ్గా కన్పించి ఉండేవి!"

నా నోట్లోని సిగరెట్ జారిపడిపోయింది.

ఒక్కక్షణం అరుణాచలం ఏం అన్నాడో నాకు అర్థం కాలేదు. అర్థం అయింతర్వాత నిశ్చేష్టుణ్ణయ్యాను.

"నేన్నమ్మను!" ఒక్కసారి ఆవేశంగా అరిచాడతను. అరుణాచలం లేచి అన్నాడు.

"నాకు తెలుసు! నిజం ఎప్పుడూ అలాగే వుంటుంది. ఎక్కువగా ఆలోచించి మనస్సు పాడుచేసుకోకండి. గతం గతః! మళ్ళీ వస్తాను."

అరుణాచలం బయటకు వచ్చాడు. దారిలో మేమిద్దరం ఏమీ మాట్లాడుకోలేదు. విన్న విషయాన్ని జీర్ణం చేసుకోవటానికి ప్రయత్నిస్తున్నాన్నేను.

ఆ మర్నాడు లాబ్‌లో పని చేసుకుంటుంటే అరుణాచలం నాదగ్గరకు వచ్చాడు. ఏమిటన్నట్లు అతనివైపు చూశాను. నెమ్మదిగా అన్నాడు.

"అతను చచ్చిపోయాడు! రాత్రి మళ్ళీ ఎటాక్ వచ్చిందట." ఆ మాటలు చెప్తున్నప్పుడు అరుణాచలంముఖంలో ఏదో తృప్తి, విజయగర్వం కన్పించాయి నాకు. అతనిలో నాకు తెలియని కొత్త వ్యక్తిని చూస్తున్నట్లన్పించింది. అతనివైపు వెర్రిగా చూస్తూండిపోయాను.

అరుణాచలం కదలబోయాడు. తేరుకుని ఆత్రుతగా అడిగానతన్ని.

"నిన్న.... నిన్న.... నువ్వతనితో చెప్పింది నిజమేనా ?"

ఒక నిముషం మౌనంగా ఉండిపోయాడతను. నేను క్షణక్షణానికి పెరుగుతున్న ఆత్రుతతో అతని సమాధానం కోసం ఎదురు చూస్తున్నాను.

"నిజం చెప్పాలంటే ఆమెను నేనెప్పుడూ చూడలేదు!" అతను సమాధానం చెప్తున్న తీరు 'నా గురించి నీకింతేనా తెలుసు!' అన్నట్లున్నది.

సమాధానం చెప్పి వెళ్ళిపోతున్న అరుణాచలాన్ని చూస్తుంటే నాకేదో అర్థమయినట్లనిపించింది. చాలాకాలంగా నాకున్న సందేహానికి సమాధానం దొరికినట్లనిపించింది. 'శవప్రాయంగా వున్న ద్రోణుణ్ణి దృష్టద్యుమ్నుడెందుకంత క్రూరంగా చంపాడో!' తెలిసిందనిపించింది. ●